నమస్తే తెలంగాణ
మంచిర్యాల
కుమ్రం భీం ఆసిఫాబాద్
5 | మంగళవారం 8 అక్టోబర్ 2024 | MANCHERIAL KUMURAM BHEEM ASIFABAD

వెండి తొడుగులను శుద్ధి చేస్తున్న పూజారులు

గాంధారి మైసమ్మకు వెండి తొడుగులు బహూకరణ

మందమర్రి, అక్టోబర్ 7 : బొక్కలగుట్ట గ్రామ సమీపంలోని గాంధారి మైసమ్మ అమ్మవారికి అందుగులపేట వాసవి రైస్‌మిల్ యజమానులు మూడు కిలలో పావు వెండి తొడుగులు (ఆభరణాలు) బహూకరించారు. రైస్‌మిల్ యజమానులు చిలువేరు శ్రీనివాస్, చిలువే రు రవీందర్, చిలువేరు మణికాంత్, చిలువేరు ప్రవీణ్, కౌటా రపు నరేందర్ అందజేసిన వెండి ఆభరణాలను సోమవారం శుద్ధి చేసి మైసమ్మ అమ్మవారికి అలంకరించారు. ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు, బీఆర్ఎస్ నాయకుడు, క్యాతన పల్లి మున్సిపాలిటీ 9వ వార్డు కౌన్సిలర్ తిరుపతి, అధ్యక్షుడు భీమ సుధాకర్, ప్రధాన కార్యదర్శి సత్యనారాయ ణ, మొగిలి కనకయ్య, గుండా మల్లేశ్, వేనంక కుమార్, నల్లగోని కుమార్ గౌడ్, బాల శివారెడ్డి, బొలిశెట్టి శ్రీనివాస్, అప్పల కుమార్, ఆలయ అర్చకులు రమణాచారి పాల్గొన్నారు.

పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి

అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, అక్టోబర్ 7 : పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ వీ. నరేందర్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో పట్టభద్రులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీగా తనును గెలిపించాలని కోరారు. ఉమ్మడి జిల్లాలో విద్యార్థులకు పోటీ పరీక్షల కోసం ఉచితంగా కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తానని, తన జీతాన్ని పేద విద్యార్థులు, ఉద్యోగుల సంక్షేమం కోసం ఖర్చుపెడుతానన్నారు. పోటీ పరీక్షల అభ్యర్థుల కోసం నవంబర్ 1 నుంచి ఉచితంగా యాప్ అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. గెస్ట్, కాంట్రాక్ట్, రెగ్యులర్ అధ్యాపకుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగులు, పట్ట భద్రులు తదితరులు ఉన్నారు.

మాట్లాడుతున్న అల్ఫోర్స్ చైర్మన్ వీ. నరేందర్ రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్

షెడ్యూల్డ్ తెగల ప్రాంతాల

అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్

నస్పూర్, అక్టోబర్ 7 : షెడ్యూల్డు తెగల ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెడుతామని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో జడ్పీ సీఈవో గణపతి, డీపీవో వెంకటేశ్వర్‌రావు, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి గంగారంతో కలిసి ఎంపీడీవో, పంచాయతీ అధికారులు, జిల్లా సంక్షేమశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలోని షెడ్యూల్డు తెగల ప్రాంతాల్లో నిర్వహించే అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలుపై ప్రతిపాదనలు రూపొందించి నివేదికలందించాలని ఆదేశించారు. పల్లెల్లోని విద్యుత్ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నా. దెబ్బతిన్న అంతర్గత రహదారులు, వంతెనల మరమ్మతుల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. షెడ్యూల్డు తెగల ప్రాంతాల్లో పాడైపోయిన ఇండ్లను గుర్తించాలన్నారు. ఆయా గ్రామాల్లో తాగునీటి సమస్యపై నివేదికలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏడీఈ బాలకృష్ణ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం సమీపంలోని వాగు వద్ద ఎలాంటి ఏర్పాట్లు చేయని అధికారులు

చీరలు ఇయ్యలే.. ఏర్పాట్లు చేయలే..

● బతుకమ్మ పండుగపై సర్కారు చిన్నచూపు ● అసహ్యించుకుంటున్న ఆడబిడ్డలు

కుమ్రం భీం ఆసిఫాబాద్, అక్టోబర్ 7 (నమస్తే తెలంగాణ): తెలంగాణ సంస్కృతికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగపై కాంగ్రెస్ సర్కారు చిన్నచూపు చూస్తున్నది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ సర్కారు అధికారంలోకి వచ్చినప్పటి నుంచి యేటా బతుకమ్మ పండుగకు ఆడబిడ్డలందరికీ చీరలు పంపిణీ చేసింది. ఎంగిలి పూల బతుకమ్మ ప్రారంభమైన రోజు నుంచి సద్దుల బతుకమ్మ ముగిసే వరకు వాడ వాడలా ఏర్పాట్లు చేసింది.

నాటి వైభవం ఏది..?

కేసీఆర్ సర్కారులో బతుకమ్మ పండుగ వస్తుందంటే చాలు గ్రామాలు, పట్టణాల్లో వాడవాడలా ప్రత్యేకంగా పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి, లైట్లు ఏర్పాట్లు చేసేవారు. దీంతో సాయంత్రం పూట ప్రధాన చౌరస్తాలన్నీ బతుకమ్మ ఆటలతో సందడిగా మారేవి. యేటా బతుకమ్మ పండుగకు సీఎం కేసీఆర్ ప్రత్యేకంగా నిధులు కేటాయించేవారు. బతుకమ్మ ఆడుకునేందుకు లైట్లు, సౌండ్ సిస్టంవంటివి ఏర్పాటు చేసేవారు. 18 ఏళ్లు నిండిన వారందరికీ చీరలు పంపిణీ చేసేవారు.

కాంగ్రెస్ హయాంలో కళ తప్పిన పండుగ

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బతుకమ్మ పండుగ కళ తప్పింది. ఇప్పటివరకు బతుకమ్మ చీరలు ఇవ్వలేదు. వాడల్లో ఎలాంటి ఏర్పాట్లు చేయలేదు. బతుకమ్మ నిమజ్జనానికి చెరువులు, బతుకమ్మ ఘాట్ల వద్ద లైట్లు, పారిశుధ్య పనులు చేపట్టలేదు. బతుకమ్మ చీరలకు బదులుగా ఇస్తామన్న రూ.500 కూడా ఇవ్వలేదు. పండుగ ప్రారంభమై ఐదారు రోజులైనా ఆ ఊసే ఎత్తడం లేదు. ఎలాంటి ఏర్పాట్లు చేయకపోవడంతో గ్రామాల్లో చందాలు వేసుకొని బతుకమ్మ పండుగకు గ్రామస్తులే ఏర్పాట్లు చేసుకుంటున్నారు. తెలంగాణలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఆడబిడ్డల పండుగ బతుకమ్మపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిన్నచూపు చూస్తున్నారని, వేడుకలపై పట్టింపే లేదని మహిళలు అసహ్యించుకుంటున్నారు.

సిర్పూర్(టీ) : నాగమ్మ చెరువులో అపరిశుభ్రంగా బతుకమ్మ ఘాట్

చింతలమానేపల్లి : బాలాజీ అనుకోడ గ్రామంలో ఈదుల ఒర్రె వద్ద దుస్థితి

నస్పూర్ మున్సిపాలిటీ కార్యాలయం

ఐదు నెలలుగా జీతాలు ఇవ్వకపోవడంతో నిరసన తెలుపుతున్న నస్పూర్ మున్సిపాలిటీ కాంట్రాక్ట్ కార్మికులు (ఫైల్)

నస్పూర్ బల్దియాలోని కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఐదు నెలలుగా జీతాల్లేవ్

- అగమ్యగోచరంగా 216 మంది పరిస్థితి
- కార్మికుల ఈపీఎఫ్ సొమ్ము సొంతానికి వాడుకున్న మున్సిపాలిటీ
- 69 నెలలకు సంబంధించి రూ.1.61 కోట్లు ఎగవేసిన వైనం
- అసలు ఈపీఎఫ్, ఈఎస్ఐ లేకుండా పని చేస్తున్న 86 మంది
- ఎలాంటి తీర్మానం లేకుండా విధులు నిర్వహిస్తున్న 20 మంది
- జిల్లాలో ఎక్కడా లేనిది ఇక్కడే ఎందుకో మరి

పండుగ పూట పస్తులు

మంచిర్యాల, అక్టోబర్ 7 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేసే కార్మికుల కష్టాన్ని నస్పూర్ మున్సిపాలిటీ వాడుకుంటున్నది. న్యాయంగా వారికి ఇవ్వాల్సిన ఈపీఎఫ్, ఈఎస్ఐ చెల్లించకుండా తాత్సారం చేస్తున్నది. జిల్లాలో ఏ మున్సిపాలిటీలో లేనంతగా ఇక్కడి కార్మికులు అష్టకష్టాలు పడాల్సి వస్తున్నది. బల్దియాలో పని చేసే 130 మంది కాంట్రాక్టు, 86 మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఐదు నెలలుగా జీతాలు రాకపోవడంతో కుటుంబాన్ని నెట్టుకురావడం కోసం అప్పుల పాలు కావాల్సిన దుస్థితి నెలకొంది. దసరా పండుగ సమయంలో వేతనాలు రాక పస్తులుండాల్సి వస్తుందంటూ కార్మికలోకం వాపోతున్నది. కాగా, ఇదే మున్సిపాలిటీలో మరో 20 నుంచి 25 మంది ఎలాంటి మున్సిపల్ తీర్మానం లేకుండా, అటెండెన్స్ లేకుండా, వేతనాలు తీసుకోకుండా 10 నెలలుగా పనిచేస్తున్నట్లు తెలిసింది. పైగా వాళ్లను తాము పనిలో పెట్టుకోలేదని, అంతకుముందున్న అధికారులు ఎలా పెట్టుకున్నారో తమకు తెలియదంటూ ప్రస్తుతమున్న సిబ్బంది దాటవేసే ధోరణితో వ్యవహరిస్తున్నది. ఒక్క మాటలో చెప్పాలంటే ఈ కార్మికుల శ్రమను 10 నెలలుగా దోచుకుంటున్నారు.

రూ.1.61 కోట్ల ఈపీఎఫ్ సొమ్ము వాడుకున్న మున్సిపాలిటీ..

నస్పూర్.. 2018 ఆగస్టులో మున్సిపాలిటీగా ఏర్పడింది. అప్పటి నుంచి జూలై 2021 వరకు కాంట్రాక్టు పద్ధతిలో పనిచేసే ఉద్యోగులకు అసలు ఈపీఎఫ్ చెల్లించలేదు. ఓ ఫిర్యాదు వెల్లడంతో ఆ ఏడాది ఆగస్టు నుంచి నవంబర్ వరకు నాలుగు నెలల పాటు ఫీఎఫ్ చెల్లించారు. అనంతరం డిసెంబర్ 2021 నుంచి ఇప్పటి వరకు పీఎఫ్ చెల్లించనే లేదు. కానీ 2018 నుంచి కార్మికుల జీతంలో పీఎఫ్ షేర్ 12శాతం మున్సిపాలిటీ కట్ చేస్తున్నది. కాంట్రాక్టు పద్ధతిలో పని చేస్తున్న ఉద్యోగులకు రూ.17000 జీతం ఉంది. సీలింగ్ లిమిట్ రూ.15 వేలు తీసుకుంటే.. ఇందులో 12 శాతం అంటే ప్రతి నెలా రూ.1800 అవుతుంది. ఈ లెక్కన ఇప్పుడున్న 130 మంది కార్మికులకు నెలకు రూ.2.34 లక్షలు అవుతుంది. నస్పూర్ మున్సిపాలిటీగా ఏర్పడి 2024 అక్టోబర్ నెలకు 73 నెలలు అవుతుంది. ఇందులో నాలుగు నెలలు ఈపీఎఫ్ చెల్లించారు. అవి మినహాయిస్తే 69 నెలల ఈపీఎఫ్ మున్సిపాలిటీ జమ చేయలేదు. ఈ 69 నెలలకు ప్రతి నెలా కార్మికులకు ఇవ్వాల్సిన రూ.2.34 లక్షల చొప్పున లెక్కవేస్తే రూ.1.61 కోట్లు అవుతుంది. కార్మికుల జీతం నుంచి కట్ చేసుకున్న ఈ మొత్తం ఈపీఎఫ్ చెల్లించకుండా నస్పూర్ మున్సిపాలిటీనే వాడుకుంది. వాస్తవానికి కార్మికుల జీతం నుంచి కట్ చేస్తే 12 శాతానికి అంతే మొత్తం కలిపి మున్సిపాలిటీ ఈపీఎఫ్ చెల్లించాలి. కానీ ఇక్కడ అలాంటిది చేయకుండా ఉల్టా కార్మికుల సొమ్మునే వాడుకోవడం విమర్శలకు తావిస్తున్నది.

నస్పూర్ మున్సిపాలిటీ నుంచి ఐదు నెలలకు మాత్రమే ఈపీఎఫ్ కట్టినట్లు చూపిస్తున్న వెబ్ సైట్



EMPLOYEES' PROVIDENT FUND ORGANISATION, INDIA

TRRN	Date Of Credit	Amount	Wage Month	No. of Employee	ECR
1292110002446	15-MAR-2022 19:47:44	1,61,147	SEP-21	125	YES
1292110003030	15-MAR-2022 19:53:22	1,67,904	AUG-21	125	YES
1292110003179	15-MAR-2022 19:55:40	5,750	SEP-21	5	YES
1292110003183	15-MAR-2022 19:55:02	6,329	AUG-21	3	YES
1292111001923	15-MAR-2022 19:50:03	1,66,571	OCT-21	128	YES
1292112000962	22-MAR-2022 12:27:20	1,51,488	NOV-21	128	YES

Showing page 1 of 1 — Previous 1 Next

ఈఎస్ఐ కట్టకుండా.. కార్మికుల ప్రాణాలతో చలగాటం..

మున్సిపాలిటీలో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేసే ఈ 130 మంది కాకుండా మరో 86 మంది ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో పని చేస్తున్నారు. కానీ ఈ 86 మందికి గత రెండేళ్లుగా ఈపీఎఫ్, ఈఎస్ఐ చెల్లించడం లేదు. రూ.12000 జీతం మాత్రమే ఇస్తున్నారు. నిబంధనల ప్రకారం రూ.20వేల లోపు జీతం ఉంటే ఈఎస్ఐ కట్టాలి. కానీ 2018 నుంచి మున్సిపాలిటీ ఎవరికీ ఈఎస్ఐ చెల్లించలేదు. 2021 నుంచి కాంట్రాక్ట్ ఉద్యోగులు 130 మందికి దీన్ని వర్తింప చేస్తున్నారు. వీరిలో 15 మంది జీతాలు రూ. 20 వేలకు మించి ఉండడంతో 115 మందికి ప్రతి నెలా రూ.120 చొప్పున ఈఎస్ఐ కడుతున్నారు. కాకపోతే అది కూడా రెగ్యులర్‌గా కట్టడం లేదని తెలిసింది. దీంతో సీనియారిటీ కొల్పోయి కార్మికులు సూపర్ స్పెషాలిటీ, ఇతర ముఖ్యమైన వైద్యసేవలకు దూరం అవుతున్నారు. సక్రమంగా లేని పేమెంట్స్‌తో ఎమర్జెన్సీ వైద్యం కోసం వెళ్లిన కార్మికులకు నిరాశే ఎదురవుతున్నది. ఇటీవల శేఖర్ అనే ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి జ్వరంతో బాధపడుతూ కొన్ని రోజుల పాటు విధులకు హాజరయ్యాడు. ప్రైవేట్ వైద్యం చేయించుకునే స్థోమతలేక ఈఎస్ఐ అప్లికేబుల్ ఉన్న ఓ దవాఖానలో వైద్యం చేయించుకున్నాడు. జ్వరం తీవ్రత పెరగడంతో హైదరాబాద్‌లోని ఈఎస్ఐ హాస్పిటల్‌కు తీసుకువెళ్లే క్రమంలో మార్గంమధ్యలోనే మృతి చెందాడు. అదే ఈఎస్ఐ సమయానికి కట్టి ఉంటే నేరుగా హైదరాబాద్‌కు వెళ్లి చూపించుకునే వారమని, మున్సిపాలిటీ నుంచి కట్టకపోవడంతో మంచిర్యాలలోనే చూపించుకోవాల్సి వచ్చిందని.. కార్మికుడిని మున్సిపాలిటీనే బలితీసుకుందని వారి కుటుంబసభ్యులు, కార్మికులు ఆరోపిస్తున్నారు. దీనికి బాధ్యత ఎవరు తీసుకుంటారని ప్రశ్నిస్తున్నారు. ప్రతి నెలా 115 మంది నుంచి రూ.13,800 ఈఎస్ఐ కట్ చేస్తున్న మున్సిపాలిటీ, వాటిని జమ చేయడంతో మాత్రం జాప్యం చేస్తున్నట్లు తెలిసింది. ఇకపోతే మరో 20 నుంచి 25 మంది ఉద్యోగులు ఎలాంటి తీర్మానం లేకుండా మున్సిపాలిటీలో పని చేస్తున్నారు. వీరి నుంచి అంటెండెన్స్ సైతం అధికారులు తీసుకోవడం లేదు. ఓ ఉద్యోగి గత శనివారం చెత్తసేకరణ వాహనాన్ని డంప్‌యార్డు దగ్గర అన్‌లోడ్ చేస్తూ.. రివర్స్ తీసుకునే క్రమంలో కంట్రోల్ తప్పి వాహనాన్ని బోల్తా కొట్టించాడు. అదృష్టవశాత్తు చిన్న దెబ్బలతో తప్పించుకున్నాడు. అదే ఏమైనా జరిగి ఉంటే పరిస్థితి ఏమిటి.. మున్సిపాలిటీ మాకు సంబంధం లేదని చెప్తే ఆ కుటుంబం ఏమైపోయేది అని కార్మికులు ప్రశ్నిస్తున్నారు. కార్మికుల జీవితాలతో చలగాటం ఆడకుండా, ఇప్పటికైనా ఈఎస్ఐ, ఈపీఎఫ్‌లు సకమ్రంగా చెల్లించాలని కోరుతున్నారు. ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ సతీశ్‌ను వివరణ కోరేందుకు ప్రయత్నించగా ఆయన ఫోన్‌లో అందుబాటులోకి రాలేదు. మరి ఈ విషయంలో అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారు అన్నది వేచి చూడాల్సి ఉంది.

కోట్లాది రూపాయాలు పెండింగ్

నస్పూర్ బల్దియాకు జిల్లాలో ఏ మున్సిపాలిటీకి లేనంత ఆదాయ వనరులున్నాయి. ఒక్క సింగరేణి సంస్థ నుంచే రూ.2.5 కోట్ల పన్నులు పెండింగ్‌లో ఉన్నాయి. అంతేగాకుండా శ్రీరాంపూర్ ఓసీపీలో ఉన్నటువంటి మూడు ప్రైవేట్ కంపనీల నుంచి దాదాపు రూ.70 లక్షల వరకు పన్నులు రావాల్సి ఉంది. వీటిని వసూలు చేస్తే కార్మికులకు పెండిగ్ వేతనాలు ఇవ్వడంతో పాటు ఈఎస్ఐ, పీఎఫ్ కట్టడం పెద్ద సమస్య కాదు. కానీ పన్నుల వసూళ్లలో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. సామాన్యుల వద్ద ముక్కు పిండి పన్నులు వసూలు చేసే అధికారులు.. మరి బకాయిలపై ఎందుకు దృష్టి పెట్టడం లేదో అర్థం కావడం లేదు.

గత శనివారం ఎలాంటి తీర్మానం లేకుండా పని చేస్తున్న ఓ ఉద్యోగి కంట్రోల్ తప్పడంతో బోల్తాపడిన చెత్తసేకరణ వాహనం

వేతనాలివ్వలేని స్థితిలో ఉండడం సిగ్గుచేటు

మున్సిపాలిటీ కార్మికులకు వేతనాలు, ఈపీఎస్, ఈఎస్ఐ ఇవ్వలేని స్థితిలో మున్సిపాలిటీ ఉండడం నిజంగా సిగ్గుచేటు. పన్నుల వసూళ్ల పేరిట సామాన్యులపై ఉక్కుపాదం మోపే మున్సిపాలిటీ అధికారులు కోట్లలో బాకాయిలుంటే ఎందుకు స్పందించడం లేదో చెప్పాలి. వెంటనే కార్మికులకు వేతనాలు చెల్లించాలి.

- నయీం, సామాజిక కార్యకర్త

బాలుడి కుటుంబానికి రూ.15 లక్షల నష్టపరిహారం

జైపూర్, అక్టోబర్ 7 : టేకుమట్లలో ఆదివారం నీటిగుంతలో పడి మృతి చెందిన చిప్పకుర్తి రాజ్‌కుమార్ కుటుంబానికి రూ. 15 లక్షల నష్ట పరిహారం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తామని సింగరేణి యాజమాన్యం హామీనిచ్చింది. సింగరేణి అధికారులు ఎస్టీపీపీ రైల్వే ట్రాక్ నిర్మాణం కోసం టేకుమట్ల వద్ద తీసిన గుంతలో పడి 14 ఏళ్ల బాలుడు చిప్పకుర్తి రాజ్‌కుమార్ ఆదివారం మృతిచెందిన విషయం విదితమే. ఈ విషయమై స్థానికులు, కుటుంబ సభ్యులు రైల్వే ట్రాక్‌పై బాలుడి శవాన్ని ఉంచి రాత్రి 11గంటల వరకు ఆందోళన చేశారు. శ్రీరాంపూర్ వైపు నుంచి ఎస్టీపీపీకి బొగ్గును తరలిస్తున్న రైలును సైతం రెండు గంటల పాటు స్థానికులు అడ్డుకున్నారు. ఈ విషయాన్ని ఎస్టీపీపీ యాజమాన్యం సీఎండీ బలరాం దృష్టికి తీసుకెళ్లారు. స్థానిక ఎమ్మెల్యే వివేక్ సైతం జోక్యం చేసుకున్నారు. పార్టీలకు అతీతంగా ఆందోళన చేపట్టగా బాధిత కుటుంబానికి న్యాయం జరిగినట్లు పలువురు తెలిపారు.

సింగరేణి అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

శ్రీరాంపూర్, అక్టోబర్ 7 : సింగరేణి అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు పేర్కొన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో సంస్థ లాభాలకు సంబంధించిన చెక్కులను కార్మికులకు అందించారు. లాభాల వాటాను వేతన ఖాతాల్లో జమ చేస్తున్నట్లు ప్రకటించారు. ఆయన మాట్లాడుతూ 2023-24లో సంస్థ సాధించిన లాభాల్లో 33 శాతం బోనస్ చెల్లించడం జరిగిందన్నారు. సీఎండీ మాట్లాడుతూ కార్మికులకు బోనస్ 85 శాతం హాజరుపై రూ. 679 కోట్లు చెల్లించడం జరుగుతుందని, గ్రూ ప్ పెర్ఫామెన్స్‌పై 14శాతం రూ.111కోట్ల 45 లక్షలు, ఇన్సెంటివ్‌పై ఒక శాతం రూ.5కోట్ల 57 లక్షలు చెల్లించడం జరుగుతుందన్నారు. అండర్ గ్రౌండ్ కార్మికులకు రోజుకు రూ. 771, ఉపరితల కార్మికులకు రూ. 610, డి పార్ట్‌మెంట్‌లో పనిచేసే వారికి రూ. 563.50 చొప్పున చెల్లించడం జరుగుతుందని తెలిపారు. మంత్రి శ్రీనివాసరెడ్డి, సీఎండీ బలరామ్, ఎమ్మెల్యేలు ప్రేమ్‌సాగర్ రావు, వినోద్, వివేక్ పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే, ఎస్పీ శ్రీనివాస్ రావు, అధికారులు, నాయకులు

క్రీడలాభివృద్ధే ధ్యేయం

ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, అక్టోబర్ 7 : గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. నవంబర్‌లో నిర్వహించనున్న సీఎం కప్‌కు సంబంధించి గచ్చిబౌలి స్పోర్ట్స్ అధికారి అలెగ్జాండర్, ర్యాలీ నోడల్ అధికారి సీఐ కన్నం మధుబాబుల ఆధ్వర్యంలో ఒలింపిక్ జ్యోతి ర్యాలీ జిల్లా కేంద్రానికి చేరుకోగా, జిల్లా క్రీడల అధికారి రమాదేవి, ఎస్పీ శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ దాసరి వేణు, జిల్లా గిరిజన క్రీడల అధికారి మీనారెడ్డి పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 17వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా ర్యాలీ కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వ ప్రసాద్ రావు, మాజీ జడ్పీటీసీ సంతోష్, మాజీ ఎంపీపీలు బాలేశ్‌గౌడ్, మల్లికార్జున్, కాంగ్రెస్ నాయకులు చరణ్, అబ్దుల్లా, శ్యామ్, కోచులు తిరుపతి, రాకేశ్, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.